E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు  జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: JANGAON,HYDERABAD  సంపుటి :01  సంచిక :191  శనివారం 20 జూన్ 2026  ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్  పేజీలు: 04  వెల :05/-

## గాంధీ సరోవర్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కీలక అడుగు పడింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా మూసీ నదుల సంగమ స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది.

## షెడ్యూల్ ప్రకారమే నీట్ రీ ఎగ్జామ్

### పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు నిరాకణ




2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పరీక్షల వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21న జరగబోయే 'నీట్' రీ ఎగ్జామ్‌కు కేవలం 2 రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో.. పరీక్షకు సంబంధించిన పలు పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు అత్యున్నత ధర్మాసనం నిరాకరించింది. అయితే, జూన్ 21న జరగనున్న రీ-టెస్ట్‌ను నిలిపివేయాలని, వాయిదా వేయాలని కోరుతూ పెద్ద ఎత్తున పిటిషన్లు దాఖలయ్యాయి.

అయితే, పరీక్షకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినందున, ఈ దశలో పరీక్ష ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని కోర్టు పేర్కొంది. నీట్ పరీక్షకు సంబంధించిన అన్ని పిటిషన్లు ఇప్పటికే జస్టిస్ పి.ఎస్.నరసింహ నేతృత్వంలోని బెంచ్ ముందుకు లిస్ట్ అయి ఉన్నాయని, కాబట్టి ఈ కొత్త పిటిషన్లను కూడా ఆ బెంచే పరిశీలిస్తుందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పష్టం చేశారు.

## రూ. 2,400 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ



2 లో

## బడి పిల్లలకు సర్కారు కానుక

### 22 వస్తువులతో 'స్టూడెంట్ కిట్'




2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** తెలంగాణలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులను కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమం నేడు అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ వేదికపై గౌరవ గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఈ కిట్లను స్వయంగా పంపిణీ చేయనున్నారు. ఈ వినూత్న విద్యా కార్యక్రమం ప్రారంభోత్సవానికి సర్కారు విద్యా సంస్థల నుండి దాదాపు 15,000 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

## శ్రీధర్‌బాబు.. మళ్లీ వెంటపడి ఓడిస్తాం!

### టీఆర్ఎస్ చీఫ్ కవిత మాస్ వార్నింగ్

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** మంత్రి శ్రీధర్ బాబును వెంటపడి మళ్లీ ఓడిస్తామని తెలంగాణ రక్షణ సమితి చీఫ్ కల్వకుంట్ల కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. ఇందులో భాగంగా ఆమె శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు మైన్‌ను సందర్శించారు. అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి వెళ్లి కార్మికులతో ముఖాముఖి మాట్లాడి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ కార్మికుడు తను పడుతున్న కష్టాలను, ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలించిపోయారు. కార్మికుడి బాధలు విని ఆమె కంటతడి పెడుతూ తాము తోడుగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, మంత్రి శ్రీధర్ బాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు అన్నం పెట్టే సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే విద్రోహిగా మారిందని అన్నారు. ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ.50 వేల కోట్ల బకాయిలు పెట్టడంతో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని అన్నారు.




2 లో

# కాళేశ్వరం మళ్లీ ఖాళీగానే..!

## మేడిగడ్డకు మళ్లీ ముళ్లబాట

- ఈ ఏడాదీ నీటి నిల్వలు లేవు
- మేడిగడ్డలో మళ్లీ నిరాశే
- నవంబర్ వరకూ టెస్టులే
- మూడు బ్యారేజీలపై పరిశీలనలు
- 75 శాతం పరీక్షలు పూర్తి
- పునాది బలంపై కీలక అధ్యయనం
- 80 మీటర్ల లోతులో డ్రిల్లింగ్
- రాఫ్ట్ కింద ఖాళీలపై ఆందోళన
- పియర్ల భద్రతపై ఫోకస్
- రిపోర్టుల తర్వాతే మరమ్మతులు
- సీడబ్ల్యూసీ సూచనల కోసం ఎదురుచూపు
- ఎల్‌నినోతో సాగుకు ముప్పు
- ఉత్తర తెలంగాణకు నీటి కష్టాలు
- 2027 వేసవే లక్ష్యం
- ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ



**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):**

గత ప్రభుత్వం రూ.వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈ ఏడాది కూడా నిరుపయోగంగా ఉండే అవకాశం ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఈ వర్షాకాలంలోనూ వినియోగంలోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. బ్యారేజీ భద్రత, పునాది స్థిరత్వం, పియర్ల పరిస్థితిపై కొనసాగుతున్న సాంకేతిక పరీక్షలు ఇంకా పూర్తికాకపోవడంతో నీటిని నిల్వలు చేసే అవకాశం లేదని ప్రభుత్వవర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మూడేళ్లుగా నీటి నిల్వలు లేక నిరుపయోగంగా ఉన్న మేడిగడ్డకు ఈ ఏడాది సైతం అదే పరిస్థితి కొనసాగనుంది. బ్యారేజీలో పియర్లు కుంగిన తీరుపై పరీక్షలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే 75 శాతం పరీక్షలు పూర్తయినట్టు ప్రభుత్వం చెబుతున్నా మిగిలిన పరిశీలనలు పూర్తవడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ నవంబర్ వరకు సాగవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ లోపు వర్షాలు ఊపందుకుంటే పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి.

కొనసాగుతున్న కీలక టెస్టులు

ప్రస్తుతం మూడు బ్యారేజీల పరిధిలో టెస్టులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా హైడ్రాలాజికల్, జియోటెక్నికల్ అధ్యయనాలు చేపట్టారు.

మిగతాది 2 లో..

## మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు బిగ్ షాక్..

### మహిళా కమిషన్ నోటీసులు



2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** మాజీ మంత్రి అమర్ నాథ్‌కు బిగ్ షాక్ తగిలింది. హోంమంత్రి వంగలపూడి అనితను 'మేకప్' మంత్రి అని విమర్శించడంపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. వివరణతో పాటు విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది.

## టెలిగ్రామ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

### కేంద్రం ఉత్తర్వులను సమర్థించిన ధర్మాసనం



2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ రీ ఎగ్జామ్‌కు ముందు ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' కు ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా కారణాల దృష్ట్యా టెలిగ్రామ్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది.కేంద్రం తీసుకున్న నిర్ణయం పూర్తిగా సమర్థించదగినదిగా ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.

# బడి పిల్లలకు సర్కారు కానుక..
# 22 వస్తువులతో 'స్టూడెంట్ కిట్'

మొదటి పేజీ తరువాయి





రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, అలాగే వివిధ సామాజిక వర్గాల గురుకుల పాఠశాలల విద్యార్థులందరికీ ఈ పథకం వర్తించనుంది.

విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా 'స్టూడెంట్ కిట్లు'..

విద్యార్థులు చదువుకునే విద్యా సంస్థల రకాన్ని బట్టి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ కిట్లలోని వస్తువులను ప్రత్యేకంగా రూపొందించింది. గురుకులాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు నిత్యావసరాలు, విద్యా సామగ్రితో కూడిన అత్యధికంగా 22 రకాల వస్తువులను ఈ కిట్లో చేర్చారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే విద్యార్థుల రోజువారీ అవసరాలకు సరిపోయేలా 10 రకాల వస్తువులతో కూడిన కిటు అందిస్తున్నారు. రోజూ బడికి వచ్చి వెళ్లే విద్యార్థుల కోసం పుస్తకాలు, స్టేషనరీతో కూడిన 7 రకాల ముఖ్యమైన వస్తువులను ఈ కిట్ ద్వారా పంపిణీ చేయనున్నారు. పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో, కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా నాణ్యమైన వస్తువులతో ఈ 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్'లను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేసింది. నేటి ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ విద్యార్థులకు వీటిని విడతల వారీగా పంపిణీ చేయనున్నారు.

# గాంధీ సరోవర్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి


F. No. 13015/04/2025/US(L-I)
Government of India,
Ministry of Defence
Department of Defence
D (Lands)

Kartavya Bhawan-2, New Delhi
Date:18th June 2026

To
The Chief of Army Staff, New Delhi
The Director General Defence Estates, Delhi Cantt.

Subject: Grant of Working Permission to Musi Riverfront Development Corporation (MRDC) Hyderabad to upgrade and develop Bapu Ghat into Gandhi Sarovar Project.

Sir,
Reference Application ID No231020240959 received from Musi Riverfront Development Corporation (MRDC) through NOC Portal.

2. I am directed to convey the sanction of the President of India for grant of Working Permission to Musi Riverfront Development Corporation (MRDC), Hyderabad [Indenting Authority (IA)] on defence land admeasuring 83.814 acres in Artillery Centre Golconda on the basis of creation of Equal Value Infrastructure (EVI) to upgrade and develop Bapu Ghat into Gandhi Sarovar Project in terms of MoD policy letter dated 02.02.2016, read with policy letters dated 21.10.2020, 19.02.2021, 03.03.2022, 04.03.2024 and 16.02.2026, as per details given below: -

Details of defence land Pockets and valuation

| S.No. | Pocket referred in AHQ letter dt 08.04.2026 | Details of defence land involved in such pocket and total extent (in acres) | Revenue Sy. No/TS No. and corresponding extent (in acres): Sy Nos | Area (in Acre) | Village | Mandal/District | Valuation(Rs.) |
|---|---|---|---|---|---|---|---|
| 01 | Pocket 2 & 3 | 30.4688 | 86 | 6.3476 | Bandlaguda | Gandipet /Ranga Reddy | 104,45,32,107.5244 |
| | | | 87 | 10.7147 | | | |
| | | | 88 | 8.168 | | | |
| | | | 126 | 5.2385 | Hyder guda | Rajendra Nagar / Ranga Reddy | |
| 02 | Pocket 4 | 8.0912 | 3/L/15 (Rev Sy No. 250, 251 & 252) | 8.0912 | Quila Mohd Nagar | Golconda /Hyderabad | 158,24,79,601.9901 |
| 03 | Pocket 5 | 39.725 | 91, 92, 94 & 96 of Bandlaguda & 123, 124 & 125 of Hyderguda village | 39.725 | Bandlaguda & Hyderguda | Gandipet /Ranga Reddy; Rajendra Nagar /Ranga Reddy | 260,52,06,620.7816 |
| 04 | Pocket 6A | 5.529 | 94 | 5.529 | Bandlaguda | Gandipet /Ranga Reddy | 10,19,97,112.14 |
| Total | | 83.814 | | | | | 533,42,15,442.00/- |

3. The said Working Permission is subject to following terms and conditions: -

(i) The Working Permission on defence land admeasuring 83.814 acres valued at 533,42,15,442/- to IA is accorded on creation of EVI accruable to LMA (Army) in lieu of defence land.

Page 1 of 6

బాపు ఘాట్ ను రూ.533.42 కోట్ల విలువైన 83.818 ఎకరాల్లో గాంధీ సరోవర్ గా డెవలప్ చేసేందుకు వర్కింగ్ పర్మిషన్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంటూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిపై అభివృద్ధి పనులకు క్లియరెన్స్ ఇస్తున్నట్లు ప్రకటనలో పేర్కొంది.

రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ నగరంలోని బాపూ ఘాట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు అనుమతి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అనుమతి లభించడం, తెలంగాణ ప్రభుత్వ విజన్ లక్ష్యాలను సాధించడంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూసీ నది సమగ్ర పునరుజ్జీవనం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధి, అలాగే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే పర్యావరణ, సాంస్కృతిక, సామాజిక వనరుల సృష్టి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఈ నిర్ణయం మరింత బలాన్ని చేకూరుస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మూసీ నది పరివాహక ప్రాంతం పర్యావరణపరంగా పునరుజ్జీవం పొందడమే కాకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రజా స్థలాలు, సాంస్కృతిక కేంద్రాలు, పర్యాటక ఆకర్షణలు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, భారత సైన్యం అందిస్తున్న సహకారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు బిగ్ షాక్..
# మహిళా కమిషన్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి



హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలను మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. మహిళలను కించపర్చేలా వ్యవహరించారని మండిపడింది. మహిళా ప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు తగదని సూచించింది. తమరు చేసిన వ్యాఖ్యలు సమాజంలో తప్పుడు సంకేతాలకు దారితీస్తాయని మహిళా కమిషన్ తెలిపింది. విచారణకు హాజరుకావాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించింది.

కాగా ఇటీవల కాలంలో విశాఖ జిల్లాలో జిల్లాలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ హోంమంత్రి అనితపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హోంమంత్రిని మేకప్ మంత్రి అంటూ విమర్శలు కురిపించారు. దీంతో కూటమి నేతలతో పాటు మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమర్ నాథ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

అయితే అమర్‌నాథ్ మాత్రం వెనక్కి తగ్గలేదు. తనపై కేసులు పెట్టినా తాను చేసిన విమర్శలను వెనక్కి తీసుకునేది లేదని తేల్చి చెప్పారు. తనను, తమ పార్టీ అధినేతలను హోంమంత్రి అనిత కించపర్చే కామెంట్స్ చేశారని అప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు తాను వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పించేందుకే అలా అన్నానని అమర్ నాథ్ స్పష్టం చేశారు. దీంతో అమర్ నాథ్ వ్యాఖ్యలను మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసింది.

# టెలిగ్రామ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ
# కేంద్రం ఉత్తర్వులను సమర్థించిన ధర్మాసనం

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ రీ ఎగ్జామ్‌కు ముందు ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' కు ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా కారణాల దృష్ట్యా టెలిగ్రామ్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది.కేంద్రం తీసుకున్న నిర్ణయం పూర్తిగా సమర్థించదగినదిగా ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.కేంద్రం నిర్ణయం సరైనదే..

జాతీయ ప్రయోజనాలు, పరీక్షల పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు చట్టబద్ధంగా ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. 'నీట్' వంటి దేశవ్యాప్త ప్రతిష్టాత్మక పరీక్షల విశ్వసనీయతను కాపాడటం అత్యంత కీలకమని కోర్టు అభిప్రాయపడింది. ప్రశ్నాపత్రాల లీకేజీచ, పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిరోధించేందుకు సోషల్ మీడియా, కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా ఉంచడం ప్రభుత్వ బాధ్యత అని సమర్థించింది. పరీక్ష నిర్వహణకు ముందు శాంతిభద్రతలు, గోప్యతను కాపాడేందుకు కేంద్రం జారీ చేసిన ఆదేశాలలో తాము జోక్యం చేసుకోలేమని తెలుపుతూ టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీంతో నీట్ రీ-టెస్ట్ ముగిసే వరకు టెలిగ్రామ్‌పై కేంద్రం విధించిన ఆంక్షలు యథాతథంగా కొనసాగునున్నాయి.

# శ్రీధర్‌బాబు.. మళ్లీ వెంటపడి ఓడిస్తాం!
# టీఆర్ఎస్ చీఫ్ కవిత మాస్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి




నేటికీ బ్రిటిష్ సిస్టమ్ నడుస్తోంది..

సింగరేణిలో ప్రొడక్షన్ టార్గెట్లు పెంచుతున్న ఆఫీసర్లు, కార్మికులకు కనీస సౌకర్యాలు, సరైన పనిముట్లు కల్పించడం లేదని కవిత ఆరోపించారు. అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదన్నారు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులకు వెన్నునొప్పి వస్తోందని.. వాటికి ప్రత్యామ్నాయాలు చూపాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి వ్యవస్థ నడుస్తోందని, ఆఫీసర్లు కార్మికులను వేధిస్తున్నారని ఫైర్ అయ్యారు. జేఎంఐటీలో ఉన్న వారికి తొమ్మిదేళ్లయినా ప్రమోషన్లు ఇవ్వలేదన్నారు. కార్మికులు, ఆఫీసర్లు రెండు కళ్లలా పనిచేయాలి కానీ, ఒకరిని అణచివేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

శ్రీధర్ బాబు.. మధ్యలోకి వస్తే ఖబడ్దార్!

మంత్రి శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో కొమురం భీమ్ విగ్రహావిష్కరణ సమయంలో నాతో పాటు ఆయన మనవడిని అరెస్ట్ చేయించారని అన్నారు. నాడు ఆయన చేసిన తప్పుకు తాము వెంటబడి మరీ ఎన్నికల్లో ఓడించామని, మళ్లీ ఇప్పుడు కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్! మళ్లీ వెంటబడి మరీ ఓడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తమను కార్మికులను కలవనీయకుండా 4 రోజులుగా పోలీసులు పెట్టి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అసలు సింగరేణిలోకి పోలీసులకు అనుమతే లేదని.. తాను వస్తున్నానని గేట్ మీటింగ్‌కు వస్తే జీతాలు కట్ చేస్తామని బెదిరించారట అంటూ కామెంట్ చేశారు. కార్మికుల జీతం కట్ చేస్తే తాను ఇక్కడే ధర్నాకు కూర్చుంటానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో హెచ్ఎంఎస్ ను గెలిపించాలని, కార్మికులు కాలర్ ఎగిరేసుకునేలా తాము అండగా ఉంటామని కవిత పిలుపునిచ్చారు.

# షెడ్యూల్ ప్రకారమే నీట్ రీ ఎగ్జామ్
# పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు నిరాకణ




**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పరీక్షల వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21న జరగబోయే 'నీట్' రీ ఎగ్జామ్‌కు కేవలం 2 రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో.. పరీక్షకు సంబంధించిన పలు పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు అత్యున్నత ధర్మాసనం నిరాకరించింది. అయితే, జూన్ 21న జరగనున్న రీ-టెస్ట్‌ను నిలిపివేయాలని, వాయిదా వేయాలని కోరుతూ పెద్ద ఎత్తున పిటిషన్లు దాఖలయ్యాయి.

అయితే, పరీక్షకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినందున, ఈ దశలో పరీక్ష ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని కోర్టు పేర్కొంది. నీట్ పరీక్షకు సంబంధించిన అన్ని పిటిషన్లు ఇప్పటికే జస్టిస్ పి.ఎస్.నరసింహ నేతృత్వంలోని బెంచ్ ముందుకు లిస్ట్ అయి ఉన్నాయని, కాబట్టి ఈ కొత్త పిటిషన్లను కూడా ఆ బెంచే పరిశీలిస్తుందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వివాదానికి సంబంధించి అన్ని పిటిషన్లను ఇప్పటికే నిర్ణయించిన తదుపరి విచారణ తేదీల్లోనే క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అంతకంటే ముందే అత్యవసరంగా విచారణ చేపట్టే ప్రసక్తే లేదని ధర్మసనం తెలిపింది. పరీక్షకు ముందు ఇలాంటి పిటిషన్లపై విచారణ జరపడం వల్ల విద్యార్థుల్లో మరింత గందరగోళం, ఆందోళన నెలకొనే అవకాశం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. ధర్మాసనం తాజా నిర్ణయంతో జూన్ 21న జరగబోయే నీట్ యూజీ రీ ఎగ్జామ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా షెడ్యూల్ ప్రకారమే జరగనుంది.

# రూ. 2,400 కోట్ల నిధులు విడుదల
# చేసిన ప్రధాని మోడీ

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ వేదికగా రూ. 2,400 కోట్ల నిధులను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించేందుకు 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' లబ్ధిదారుల కోసం 2,400 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ ఫ్లాగ్‌షిప్ పథకం ద్వారా తొలిసారిగా ఈపీఎఫ్ఓ పరిధిలోకి వచ్చి ఉద్యోగంలో చేరిన యువతకు వన్-టైమ్ ఇన్సెంటివ్‌గా ఒక నెల వేతనం (గరిష్ఠంగా 15,000 వరకు) రెండు విడతల్లో నేరుగా వారి ఖాతాల్లోకి అందనుంది. అలాగే, కొత్తగా అదనపు ఉద్యోగాలను సృష్టించే యజమానులకు సైతం ప్రతి కొత్త ఉద్యోగిపై నెలకు ?3,000 వరకు ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ చొరవ 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కాలంలో సృష్టించబడే కొత్త ఉద్యోగాలకు వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.

ఈ వినూత్న ఉపాధి అనుసంధాన పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 15 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరినట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. మొత్తం 99,446 కోట్ల బడ్జెట్ కేటాయింపులతో సుమారు 3.5 కోట్లకు పైగా ఉపాధి అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఈ పథకం నడుస్తోంది. మొదటిసారి ఫార్మల్ రంగంలోకి ప్రవేశించే యువత సాధికారతకు, దేశంలో సామాజిక భద్రతను విస్తరించడానికి ప్రధాని మోడీ చేతుల మీదుగా జరిగిన ఈ నిధుల విడుదల ఒక కీలక మైలురాయిగా నిలవనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అహ్మదాబాద్ క్లాస్‌రూమ్‌లో 'ధురంధర్'..
# మూవీ సీన్స్‌తో స్టాటిస్టిక్స్ పాఠాలు




**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** క్లాస్‌రూమ్‌లో మనకు తెలిసి బ్లాక్ బోర్డుపై బోరింగ్ పాఠాలు, ఫార్ములాలు, సిద్ధాంతాలు గుర్తకొస్తాయి. కానీ, దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐఎం అహ్మదాబాద్ లో మాత్రం స్టాటిస్టిక్స్ క్లాస్ చాలా డిఫరెంట్‌గా సాగింది. ఓ ప్రొఫెసర్ క్లిష్టమైన స్టాటిస్టిక్స్ పాఠాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా చెప్పడానికి బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్' సినిమా సీన్‌ను ఉపయోగించారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

రణవీర్ సింగ్ నటించిన 'ధురందర్ భటోలియా' కామెడీ సీన్‌ను సదరు ప్రొఫెసర్ క్లాస్‌రూమ్ ప్రొజెక్టర్‌పై ప్లే చేశారు. ఆ సీన్‌లోని క్యారెక్టర్ ప్రవర్తన, అక్కడ జరిగే సిట్యుయేషన్‌ను ఉదాహరణగా తీసుకుని 'స్టాటిస్టికల్ మోడల్స్, డేటా అనాలిసిస్' పాఠాలను విద్యార్థులకు వివరించారు. అయితే, సరికొత్తగా, కామెడీగా సాగిన ఈ టీచింగ్ స్టైల్‌కు విద్యార్థులు ఫిదా అయిపోయారు. క్లాస్‌రూమ్‌లో ప్రొఫెసర్ పాఠం చెప్తుండగా తీసిన ఈ చిన్న వీడియో క్లిప్ కాస్తా సోషల్ మీడియాలో చేరడంతో నిమిషాల్లోనే వైరల్‌గా మారింది. ఇక ఆ వీడియో చూసిన కొందరు నెటిజన్లు 'మా కాలేజీల్లో కూడా ఇలాంటి ప్రొఫెసర్లు ఉంటే ఎంత బాగుండేదో' అని కొందరు.. 'క్రియేటివిటీ అంటే ఇదే.. కష్టమైన సబ్జెక్టును కూడా ఎంత ఈజీగా బుర్రకెక్కించారో' అంటూ మరొకొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కాళేశ్వరం మళ్లీ ఖాళీగానే..! మేడిగడ్డకు
# మళ్లీ ముళ్లబాట

మొదటి పేజీ తరువాయి

ఈ పరీక్షలు కాళేశ్వరం భవిష్యత్ ను నిర్ణయించనున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి ఆధారంగా ఉన్న పునాది పొరల బలం, భూగర్భస్థితి, రాఫ్ట్ కింద ఖాళీలు ఏర్పడ్డాయా? లేదా, మట్టి స్వభావం ఎలా ఉంది? అనే అంశాలపై అత్యాధునిక పరికరాలతో పరిశోధనలు చేస్తున్నారు. అందుకోసం భారీ డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగిస్తూ 80 మీటర్ల లోతు వరకు బోర్లు వేస్తున్నారు. సుమారు 240 అడుగుల లోతు నుంచి మట్టి నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో విశ్లేషిస్తున్నారు. అయితే సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల ప్రాంతాల్లో 900 అడుగుల లోతు వరకు మెత్తటి మట్టి పొరలు ఉన్నట్టు గతంలో గుర్తించిన నిపుణులు.. మేడిగడ్డ పరిసర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల ఇలాంటి భౌగోళిక పరిస్థితులు ఉన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించినట్టు సమాచారం. ఇదే పరిస్థితి బ్యారేజీ పునాది ప్రాంతంలో ఉంటే భవిష్యత్తులో మరిన్ని నిర్మాణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాఫ్ట్ కింద ఖాళీలు ఏర్పడటం అత్యంత ప్రమాదకరమని సాంకేతిక నిపుణులు భావిస్తున్నారు. రాఫ్ట్ కింద మట్టి కొట్టుకుపోయి ఖాళీలు ఏర్పడితే పియర్లపై అసమాన ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పియర్లు బలహీనపడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అందుకే.. కేవలం దెబ్బతిన్న పియర్లకు మరమ్మతు చేయడం కాకుండా మొత్తం బ్యారేజీ నిర్మాణ వ్యవస్థను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

రిపోర్టుల తర్వాతే మరమ్మతులు

బ్యారేజీల్లో అన్నిపరీక్షలు పూర్తయిన తర్వాత సమగ్ర నివేదికను కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ (ఎన్డీఎస్ఏ)లకు అందజేయనున్నారు. ఆ సంస్థలు ఇచ్చే సూచనల ఆధారంగానే తుది మరమ్మతులకు ప్రణాళిక రూపొందించనున్నారు. మరోవైపు.. మేడిగడ్డలోని ప్రతి పియర్‌కు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. పియర్ల నిలువు స్థితి, కదలికలు, కాంక్రీట్ బలం, పునాది స్థిరత్వం వంటి అంశాలను సాంకేతిక బృందాలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికే పియర్లకు డ్యామేజీ ఏర్పడటంతో మరోసారి రిపీట్ కాకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నది. ఎక్కడా రాజీ ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం తీసుకుంటున్నట్టు అధికారులు వివరిస్తున్నారు.

ఎల్‌నినోతో సాగునీటి కష్టాలు

మరోవైపు.. ప్రపంచ దేశాలను ఎల్‌నినో భయపెడుతున్నది. మరికొద్ది రోజుల్లోనే అది సూపర్ ఎల్‌నినోగా మారబోతున్నట్టు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఇప్పటికే జూన్ సగానికి పైగా గడిచినా ఇంకా ఆశించిన స్థాయిలో రాష్ట్రంలో వర్షాలు కురవలేదు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఈసారి కూడా వినియోగంలోకి రాకపోవడంతో ఉత్తర తెలంగాణ ప్రజలకు నీటికష్టాలు తప్పేలా లేవు. సాగు, తానీటికి ఇబ్బందులు వచ్చే అవకాశాలు లేకపోలేదు. కాళేశ్వరం వ్యవస్థ అందుబాటులో లేకపోవడం రైతాంగాన్ని కలవరపెడుతున్నది. ఓవైపు అనిశ్చిత వర్షాలు, మరోవైపు నీటి నిల్వలకు దూరమైన బ్యారేజీలు కలిసి సాగునీటి భద్రతపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.

వచ్చే వేసవి నాటికి పనులు

వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల ఫలితాలపైనే ఆధారపడి ఉంది. వచ్చే ఏడాది వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. సాంకేతిక, హైడ్రలాజికల్ అధ్యయనాలు పూర్తి చేయడంతో పాటు సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేయాలని భావిస్తున్నది. పనులపై సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షిస్తున్నారు. ఈ పనులపై మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ.. ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడీషియల్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్ కమిషన్ ఎంక్వైరీ వంటి వాటిని చేయించామమని పేర్కొన్నారు. ఎన్డీఎస్ఏ చెప్పిన టెస్టులను నిర్వహించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ లో పనులు మొదలుపెట్టి కేవలం ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పూర్తిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 వేసవి కాలంలో పనులు పూర్తిచేయాలనే టార్గెట్ పెట్టుకున్నామని వెల్లడించారు.

# అమరావతి స్పీడప్: 'బ్యాంక్ స్ట్రీట్'పై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**న్యూస్ డెస్క్, 19 జూన్ (తెలుగు గళం):** రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్‌తో పాటు , ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు.



జాప్యం చేయొద్దు

అమరావతి బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాలయాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీళ్లు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక అభివృద్ధికి జల క్రీడలు, స్విమ్మింగ్ తదితర కార్యకలాపాలకు పెద్ద ఎత్తున అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అథారిటీ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణ పనులు, ఉండవల్లి గ్రామంలో ఎల్పీఎస్ లే అవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, జ్యుడిషియల్ అకాడెమీ నిర్మాణం, పౌల్ట్రీ ఫారంల స్ట్రక్చర్లకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్ గా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్, సీఆర్డీఏకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పరిరక్షణలో సర్పంచ్ బాయికాని రాజు ప్రత్యేక చొరవ

### కుర్చపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 22 మంది విద్యార్థుల అడ్మిషన్లు




**తెలుగు గళం న్యూస్ జనగామ/రఘునాథపల్లి జూన్ 19**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల)లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో భవిష్యత్తులో పాఠశాల మూసివేత పరిస్థితి రాకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ బాయికాని రాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెచ్ఎం),ఉపాధ్యాయులతో సమావేశమై గ్రామ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తోటకూర అనిల్, పులిగిల్ల రాజు, బత్తుల శ్రీను, బత్తుల ప్రవీణ్, కాసాని రవికుమార్, వల్లెపు కుమార్,బుర్ర ఎల్లగౌడ్, బత్తుల సదానందం, ఛత్రబోయిన నరేష్, ఎం.డి.జలీల్ పాషా తదితరులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాసాని పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి, హెచ్ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక అడ్మిషన్ కార్యక్రమంలో మొత్తం 22 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాయికాని రాజు మాట్లాడుతూ.." ప్రభుత్వ పాఠశాలలు గ్రామాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది. మన గ్రామ పాఠశాల మనందరి ఆస్తి. మరింత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బడిని కాపాడేందుకు సహకరించాలి" అని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించి, విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.



## సముద్రాల గ్రామంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### మొక్కలు నాటిన మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గుండె లక్ష్మణ్



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, జూన్ 19**

భావి భారత ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మూడో వార్డు సభ్యుడు, స్టేషన్ ఘనపూర్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గుండె లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గుండె లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత మరియు రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పలయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన, "కార్యకర్తలకు అండగా ఉంటా"నని భరోసా



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/జూన్ 19**

వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్ తండ్రి మైస ఉప్పలయ్య అనారోగ్యంతో వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆసుపత్రికి వెళ్లి ఉప్పలయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఉప్పలయ్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. "నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా కాపాడుకుంటాను" అని భరోసా ఇచ్చారు.

## నీట్ పరీక్ష కు ఏర్పాట్లు



**నల్లగొండ (తెలుగు గళం):**

ఈనెల 21న నిర్వహించనున్న నీట్ యూజీ- 2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.. జిల్లా కలెక్టరేట్ లో "నీట్ -2026 " రీ ఎగ్జామినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశాల మేరకు నిర్వహించే నీట్ పరీక్ష కోసం జిల్లా వ్యాప్తంగా 7పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామని అన్నారు. ఈ విడత జరిగే పరీక్ష కోసం సాధారణ అభ్యర్థులకు 15 నిమిషాలు అదనపు సమయం ఇచ్చారని, దివ్యాంగులకు 65 నిమిషాలు అదనపు సమయం ఇవ్వబడుతుందని (అనగా 6.20 వరకు) తెలిపారు.

## జఫర్ఘడ్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తెలుగు గళం న్యూస్ జఫర్‌గడ్, జూన్ 19**



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని జాఫర్‌గడ్ మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, జాఫర్‌గడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల ఐలన్న సూచనలతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజలను ఏకం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల్లో, కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాడుతూ, సామాన్య ప్రజల హక్కుల కోసం నిలబడుతున్న ప్రజానేత రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. అలాగే తెలంగాణలో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు రాహుల్ గాంధీ నాయకత్వం, మార్గదర్శకత్వం కీలకమైందని తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సింగారపు వెంకట్రామ్ నర్సయ్య, జాఫర్‌గడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద రమేష్ యాదవ్, బొడ్డు లక్ష్మీనర్సయ్య, బక్కం కొమురయ్య, నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి ఉప్పునూతల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు

**తెలుగు గళం న్యూస్ జఫర్‌గడ్, జూన్ 19**



మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ఉప్పునూతల మల్లయ్య కుమారుడు ఉప్పునూతల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శుక్రవారం సిపిఐ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ, రవి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకునేలా కృషి చేస్తామని, సిపిఐ పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు యాకు పాషా, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నూర్‌నిసా, పార్టీ నాయకులు వేల్పుల పెదరాములు, కొంతం రాజు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపూర్ గ్రామానికి రూ.20 లక్షల ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు

**తెలుగు గళం న్యూస్ జఫర్‌గడ్, జూన్ 19**



జఫర్‌గడ్ మండలంలోని ఓబులాపూర్ గ్రామ అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, గతంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి తాజాగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంజూరైన సీసీ రోడ్ల పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా జఫర్‌గడ్ పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్, ఓబులాపూర్ సర్పంచ్ దొంతమల్ల సంతోష్, మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజ రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపెల్లి సమ్మయ్య,వార్డు సభ్యుడు ఎం.డి. జలీల్ పాషా, గ్రామ పెద్దలు మొగులగాని కుమార్, అలుగోజు అనిల్, వడ్లకొండ స్వామి, లొంక మహేందర్, లింగంపల్లి ప్రకాష్ రావు, గొలుసుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌గా ఎంపికైన షేక్ నెమత్‌కు అహ్మదియా ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### అగ్నివీర్ ఎంపికతో హౌజ్ బుజుర్గ్ గ్రామంలో హర్షాతిరేకం



**తెలుగు గళం న్యూస్ ఆత్మకూరు, జూన్ 19**

ఆత్మకూరు మండలం హౌజ్ బుజుర్గ్ గ్రామానికి చెందిన షేక్ నెమత్ ఇటీవల భారత సైన్యంలో ప్రతిష్టాత్మకమైన అగ్నివీర్ పోస్టుకు ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా హౌజ్ బుజుర్గ్ గ్రామంలోని అహ్మదియా ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో షేక్ నెమత్‌తో పాటు ఆయన తండ్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన అహ్మదియా ముస్లిం జమాత్ హన్మకొండ జిల్లా ఇంచార్జ్ మొహమ్మద్ ఉస్మాన్, గ్రామ అధ్యక్షుడు సయ్యద్ వలి నెమత్‌ను అభినందిస్తూ, దేశ సేవకు అంకితమవుతూ అగ్నివీర్‌గా ఎంపిక కావడం గ్రామానికే కాకుండా సంస్థకు కూడా గర్వకారణమని పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించిన నెమత్ యువతకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ గురువు మాసూద్, కరీం, అక్బర్, అజ్గర్, కమిటీ సభ్యులు ఉమర్, యాకుబ్, కరీం, ఇఫ్తాకర్, మూజైద్, జావీద్, దావుద్, ముబారక్, ఆదిల్ తదితరులు పాల్గొని నెమత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి చెందిన యువకుడు భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, నెమత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) పకడ్బందీగా నిర్వహించాలి

### :రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

రాష్ట్రంలో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా,అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై శుక్రవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో కలిసి ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ అధికారికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని వెల్లడించారు. ఇందులో భాగంగా బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని, వారికి ఇప్పటికే విధులపై పూర్తిస్థాయి శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు జిల్లాలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు రెండు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని, వాటిని ఓటర్లు సరిగ్గా నింపేలా చూసి, తిరిగి సేకరించి సంబంధిత అధికారిక పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు శనివారం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఓటరు జాబితా సవరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పిస్తామని, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి పనులను నిరంతరం పరిశీలిస్తారని రాహుల్ శర్మ వివరించారు. ఇప్పటివరకు మ్యాపింగ్ చేయబడని ఓటర్ల వివరాలను 'అప్‌డేట్ ఆప్షన్' ద్వారా కొత్తగా నమోదు చేస్తామన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరి పేర్లు వేర్వేరు ప్రాంతాల్లో కాకుండా, ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా పక్కాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే వృద్ధులు,అనారోగ్యంతో ఉన్నవారు, దివ్యాంగ ఓటర్ల నమోదు ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారుల పూర్తి వివరాలను అందుబాటులో ఉంచి విస్తృతంగా ప్రచారం కల్పిస్తామన్నారు. ఇదే క్రమంలో ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన కీలక గడువులను (టైంలైన్) కలెక్టర్ అధికారికంగా ప్రకటించారు. జూలై 24వ తేదీ లోగా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం జూలై 31వ తేదీన ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని పేర్కొన్నారు. జూలై 31 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ఓటర్ల నుండి మార్పులు, చేర్పులపై అభ్యంతరాలను స్వీకరిస్తామని, జూలై 31 నుండి సెప్టెంబర్ 28వ తేదీ లోపు ఆయా అభ్యంతరాలన్నింటినీ పూర్తిగా పరిష్కరించి, అంతిమంగా అక్టోబర్ 1వ తేదీన తుది (ఫైనల్) ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ సమగ్ర నివేదికను వెల్లడించారు. ఈ ముఖ్యమైన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు హరికృష్ణ, రవీందర్, ఎన్నికల విభాగం డీటీలు అబ్బాస్, నవీన్,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ లక్కీడ్రా పూర్తి

### పారదర్శకంగా 84 సీట్ల భర్తీ చేసిన అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్' కింద విద్యార్థుల ఎంపికకు సంబంధించిన లక్కీ డ్రా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో గల ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ అధికారిక కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై,అధికారుల సమక్షంలో లక్కీ డ్రా ప్రక్రియను స్వయంగా ప్రారంభించి నిర్వహించారు. జిల్లాలోని ఎంపిక చేసిన నాలుగు ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతి మరియు ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఈ లక్కీ డ్రాను చేపట్టారు. మొత్తం 84 సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఈ ప్రక్రియలో.. 1వ తరగతికి కేటాయించిన 41 సీట్లకు, అలాగే 5వ తరగతికి కేటాయించిన 43 సీట్లకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ విద్యా సంవత్సరానికి గానూ జిల్లా వ్యాప్తంగా ఈ పథకం కింద ప్రవేశాల కోసం మొత్తం 141 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. అందులో అన్ని రకాల అర్హతలు కలిగిన 135 మంది విద్యార్థుల పేర్లను తుది జాబితాలో చేర్చి, వారి సమక్షంలోనే లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ డ్రా ద్వారా మొత్తం 84 మంది లబ్ధిదారులైన విద్యార్థులు ఉత్తమ ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు సీట్లను సాధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే అత్యంత పారదర్శకంగా, లక్కీ డ్రా పద్ధతిలో సీట్ల భర్తీ ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఉచిత విద్యావకాశాన్ని పొందిన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఉన్నతమైన కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్,రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి,వివిధ విభాగాల సంబంధిత అధికారులు,ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈ నెల 21న ఇల్లందు క్లబ్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున యోగా వేడుకల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని స్థానిక ఇల్లందు క్లబ్ ఆవరణలో ఈ నెల 21వ తేదీన (ఆదివారం) 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అత్యంత అధికారికంగా, ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయుష్ వైద్యాధికారి, కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర రావు ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. ఈ ప్రత్యేక యోగా ప్రదర్శనలు మరియు అవగాహన కార్యక్రమం జూన్ 21న ఉదయం 6:45 గంటలకే అత్యంత పక్కాగా ప్రారంభమవుతుందని ఆయన స్పష్టం చేశారు. నేటి ఉరుకుల పరుగుల ఆధునిక జీవనశైలిలో నిరంతరం యోగాసనాలు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వాన్ని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవచ్చో ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ ఉమ్మడి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇల్లందు క్లబ్‌లో జరగబోయే ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడంతో పాటు స్వయంగా యోగాసనాల సాధనలో పాల్గొంటారని నోడల్ అధికారి తెలిపారు. వీరితో పాటు జిల్లా స్థాయి వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో భాగస్వాములు కానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది, యువతీ యువకులు, విద్యార్థులు, మహిళలు మరియు పట్టణ ప్రజలు కులమతాలకు అతీతంగా ఉదయాన్నే పెద్ద ఎత్తున తరలివచ్చి, యోగాసనాల ప్రదర్శనలో పాల్గొని ఈ అంతర్జాతీయ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ రాఘవేంద్ర రావు ఆకాంక్షించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాల్లో, గ్రామ పంచాయతీల్లో కూడా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వరంగల్ జిల్లా సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్‌గా గూగులోత్ వినోద రవీందర్ నాయక్ నియామకం



**తెలుగు గళం న్యూస్ వరంగల్**

తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలలో భాగంగా కీలక నియామకం జరిగింది. వరంగల్ జిల్లా సంగెం మండలం పరిధిలోని పెద్ద తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ వినోద రవీందర్ నాయక్ వరంగల్ జిల్లా సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మరియు అధికారిక కార్యవర్గ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, వినోద రవీందర్ నాయక్ సేవలను గుర్తించి రాష్ట్ర, జిల్లా సంఘాల పెద్దలు ఆయనకు ఈ కీలకమైన బాధ్యతలను అప్పగించారు. జిల్లా కన్వీనర్‌గా నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం ఆయన జిల్లాలోని పలువురు సర్పంచులతో కలిసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మరియు సర్పంచులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారంలో తక్షణమే భాగస్వామ్యం అవుతూ, సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో వరంగల్ జిల్లా సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, తోటి సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు మరియు రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులకు గూగులోత్ వినోద రవీందర్ నాయక్ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల హక్కుల సాధనకు జిల్లా సంఘం ఆధ్వర్యంలో అందరినీ కలుపుకుని ఉమ్మడిగా పోరాడుతామని ఆయన పేర్కొన్నారు. వినోద రవీందర్ నాయక్ జిల్లా కన్వీనర్‌గా నియమితులైనందుకు సంగెం మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద తండా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల సర్పంచుల సంఘం ప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## అంబేద్కర్ విగ్రహం వద్ద 'ఐసా', 'సిపిఐ (ఎంఎల్) లిబరేషన్' ధర్నా

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మహాదేవపూర్**

స్థానిక గుడ్ మార్నింగ్ స్కూల్‌లో విద్యార్థి సంఘ మహిళా నాయకురాళ్లపై పాఠశాల యాజమాన్యం అమానుషంగా ప్రవర్తించిన తీరుకు నిరసనగా గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) జిల్లా అధ్యక్షురాలు బి. సుజాత ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన ధర్నా చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఐసా జిల్లా అధ్యక్షురాలు బి. స్వాతి సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజానికి ఆదర్శంగా ఉంటూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థల నిర్వాహకులే, కనీసం మహిళలనే గౌరవం లేకుండా అమానుషంగా మాట్లాడటం,విచక్షణారహితంగా ప్రవర్తించడం అత్యంత బాధాకరమని, సమాజం తలదించుకునే విషయమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో సాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని గత కొన్ని రోజులుగా ఐసా విద్యా సంఘం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగానే మహాదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూల్ ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బుక్ స్టాల్‌ను తాము సందర్శించామని, అక్కడ అక్రమంగా పుస్తకాల విక్రయాలు జరుగుతున్న విషయం స్పష్టమైందని వివరించారు. ఈ అక్రమ విక్రయాలపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడమే తాము చేసిన నేరమన్నట్లుగా,పాఠశాల యాజమాన్యం విద్యార్థి సంఘాల పట్ల, ముఖ్యంగా మహిళా నాయకురాళ్ల పట్ల దుర్మార్గుల్లా ప్రవర్తించారని మండిపడ్డారు. ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలను ప్రశ్నిస్తే భౌతిక దాడులకు, దూషణలకు దిగడం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వారు విద్యాశాఖ, పోలీస్ ఉన్నతాధికారుల ముందు పలు డిమాండ్లను ఉంచారు. నిబంధనలు ఉల్లంఘించిన గుడ్ మార్నింగ్ స్కూల్ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. అలాగే మహిళా ప్రతినిధులను కనీస గౌరవం లేకుండా దూషించిన స్కూల్ యాజమాన్యంపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. పాఠశాల పరిధిలో అధికారులు సీజ్ చేసిన అక్రమ బుక్ స్టాల్‌కు సంబంధించిన 'పంచనామా రిపోర్టు'ను మండల విద్యాధికారి తక్షణమే మీడియా ముఖంగా బహిర్గతం చేయాలని,లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐసా విద్యార్థి సంఘం నాయకులు, ప్రజాపంథా ప్రతినిధులు, స్థానిక యువకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# దూప తండాలో విషాదం: గుగులోతు కొమ్మాలు మృతి, పరామర్శించిన సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్

## ఎంజీఎం మార్చురీలో పార్థివదేహానికి నివాళి, కుటుంబ సభ్యులకు సంతాపం





**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/జూన్ 19**

పర్వతగిరి మండలం అన్నారం దూప తండా గ్రామానికి చెందిన గుగులోతు కొమ్మాలు ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ శుక్రవారం వరంగల్ ఎంజీఎం మార్చురీకి వెళ్లి కొమ్మాలు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దూప తండా మాజీ సర్పంచి దూల్యా నాయక్, మాజీ ఉప సర్పంచ్ మెగ్య, శంకర్ తదితర నాయకులు పాల్గొని మృతుడికి సంతాపం తెలిపారు.

# పనితీరు చూపిన గ్రామాలకు అదనంగా రూ.10 లక్షలు: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## గ్రామాభివృద్ధికి రూ.13 కోట్ల నిధులు

**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, జూన్ 19**



గ్రామాల అభివృద్ధికి వచ్చిన అవకాశాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. స్టేషన్ ఘనపూర్‌లోని ఎస్ కన్వెన్షన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరు పత్రాలు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 74 గ్రామాల్లో 103 అభివృద్ధి పనులకు రూ.8.55 కోట్ల విలువైన ప్రొసీడింగ్స్, 87 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.4.35 కోట్ల విలువైన మంజూరు పత్రాలను అందజేశారు. మొత్తం రూ.13 కోట్ల అభివృద్ధి పనులకు ఒకేసారి మంజూరు పత్రాలు పంపిణీ చేయడం



ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సర్పంచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా తానే స్వయంగా పనులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. తాను ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా పనిచేస్తున్నానని, అదే నిజాయితీని గ్రామస్థాయిలో కూడా కొనసాగించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని వెల్లడించారు. మొదటి విడతలో వచ్చిన 3,500 ఇళ్లను పూర్తిస్థాయిలో మంజూరు చేశామని, ప్రస్తుతం రెండో విడతలో 2,000 ఇళ్లు వచ్చాయని తెలిపారు. మొదటి విడత ఇళ్లను 100 శాతం పూర్తి చేసిన గ్రామాలకే రెండో విడత ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో మంజూరైన పంచాయతీ భవనాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామానికి మంజూరైన అన్ని పనులను పూర్తి చేస్తే అదనంగా రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తాగునీరు, విద్యుత్, వీధి దీపాల సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సమస్యలతో విరక్తి: పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

## ధూప తండాకు చెందిన గుగులోతు కొమ్మాలు మృతి,పర్వతగిరి పోలీసులు కేసు నమోదు

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/జూన్ 19**



పర్వతగిరి మండలం ధూప తండాకు చెందిన గుగులోతు కొమ్మాలు (60) అనే వృద్ధుడు ఆరోగ్య సమస్యలతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మృతుడి కుమార్తె బానోతు మంజుల (30) ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధూప తండాకు చెందిన లేబర్ కొమ్మాలు గత కొన్ని నెలలుగా తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో ఉన్న గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే కొమ్మాలు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి కుమార్తె మంజుల ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# 'మీ కుటుంబానికి న్యాయం చేస్తాం'..

## సాయికృష్ణ తల్లికి సీఎం హామీ



**అమరావతి ,తెలుగు గళం జూన్ 19:**

విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన కుమారుడి అదృశ్యం ఘటనపై విచారణ జరిపి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆమెకు ధైర్యం చెప్పారు. ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు. విజయలక్ష్మితో మాట్లాడి మొత్తం ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. తన కుటుంబానికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని గాదె విజయలక్ష్మి తెలిపారు.

# తమ్మడపల్లి జి గ్రామ అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు మంజూరు

**తెలుగు గళం న్యూస్ జఫర్‌గడ్, జూన్ 19**



జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామ అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల నిధులను తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేశారు. ఇటీవల గ్రామ పర్యటన సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులను కేటాయించినట్లు గ్రామ నాయకులు తెలిపారు. గతంలో కూడా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తమ్మడపల్లి జి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా స్థానిక సర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి సూచనల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం.డి. అజ్మీయ, వార్డు సభ్యుడు గుండెబోయిన సతీష్ స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.